

కండువా కప్పుతున్న ఎమ్మెల్యే చందర్

## చిచ్చుపెట్టేందుకు కుట్రలు

- కాంగ్రెస్ హయాంలోనే బొగ్గు కుంభకోణం
- బీజేపీ పాలనలో సింగరేణి ప్రైవేటీకరణ
- రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 21: 'పచ్చగున్న తెలంగాణలో చిచ్చుపెట్టేలా ఆంధ్ర పార్టీల కుట్రలు చేస్తున్నయి. సింగరేణి కార్మికులను కాంగ్రెస్ నడిరోడ్డు మీద పడేసింది. ఆ పార్టీ హయాంలోనే బొగ్గు కుంభకోణం జరిగింది. గని కార్మికులను కంటికి రెప్పలాగా కాపాడుతుంది సీఎం కేసీఆరే. తెలంగాణ రాకముందు మన బతుకులు ఎలా.. ఉండేవో ఓసారి ఆలోచించాలి. స్వపరిపాలనలో సీఎం కేసీఆర్ ప్రతీ కార్మిక కుటుంబంలో వెలుగులు నింపారు. కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం తపించే సీఎం కేసీఆర్‌కు మద్దతుగా నిలువాలి. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలి' అని రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సింగరేణి కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఆర్జీ-1 ఏరియా వర్క్‌షాపు సమీపంలో ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని ఓర్వలేని తెలంగాణ ద్రోహి అయిన టీడీపీ, కాంగ్రెస్‌కు మద్దతుగా నిలుస్తుందని, సింగరేణి ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్న బీజేపీ, జనసేన పొత్తు పెట్టుకుని, వారు చేస్తున్న మోసపూరిత విధానాలు మనకు అర్థమవుతున్నాయన్నారు. సకల జనుల సమ్మెలో కార్మికుల వేతనాల్లో కోత విధించవద్దని, తాను అసెంబ్లీలో సీఎం దృష్టికి తీసుకెళ్లాలని గుర్తు చేశారు. కార్మికుల పోరాట స్ఫూర్తిని అర్థం చేసుకున్న సీఎం కేసీఆర్ కరోనా కాలపు వేతనంతో పాటు తెలంగాణ ఇంక్రిమెంట్‌ను కూడా మంజూరు చేశారన్నారు. నాడు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలంటే యూనియన్ నాయకులు, సీఎం అపాయింట్‌మెంట్ కోసం నెలల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కానీ నేడు టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలో సమస్యలు వెంటనే పరిష్కారమవుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. కార్మికులకు ఐటీ నుంచి మినహాయింపు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసినా, పార్లమెంట్‌లో ఆమోదించలేదన్నారు. మళ్లీ అధికారంలోకి రాగానే కేంద్రం మెడలు వంచైనా కార్మికుల ఐటీ రద్దుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అవినీతి కుంభకోణాలను సాకుగా చూపి, ఎంఎండీఆర్ యాక్ట్-2014ను ప్రవేశపెట్టి గనులను ప్రైవేటుపరం చేయడానికి కేంద్రప్రభుత్వం చేపట్టిన వేలం పాటకు వ్యతిరేకంగా తాను నిరహార దీక్ష చేశానని గుర్తు చేశారు. ₹500 కోట్లతో మెడికల్ కళాశాల, ₹30 కోట్లతో ఐటీ పార్కు, స్పిన్నింగ్ మిల్లు స్థానంలో అంతర్గాంలో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుకు ఇటీవల మంత్రి కేటీఆర్‌తో శంకుస్థాపన చేయించామన్నారు. ఈనెల 24న సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభకు వస్తున్న నేపథ్యంలో నియోజక వర్గ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో మేయర్ అనిల్‌కుమార్, టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, రాజ్‌కుమార్, నాయకులు పీటీ స్వామి, నూనె కొంరయ్య, గంద్ర దామోదర్, కనకం శ్యాంసన్, జావిద్ పాషా, శంకర్, చెల్కలపల్లి శ్రీనివాస్, మండ రమేశ్, పుట్ట రమేశ్, మల్లారెడ్డి, దాసరి నర్సయ్య, మల్లయ్య, నాయని శంకర్, నారాయణ, కౌటం బాబు, అడప శ్రీనివాస్, జమ్మి బాబు, దేవి లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

### పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలనకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, ఇతర యూనియన్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం 11వ గని ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ పోదుల సంపత్ బీఆర్ఎస్‌లో చేరగా, కండువా కప్పి ఆహ్వానించారు. తెలంగాణ అన్ని విధాలుగా అభివృద్ధి సాధించిందని, సింగరేణి పరిరక్షణ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్, కౌశిక హరి, శంకర్, చెల్కలపల్లి శ్రీనివాస్, పిల్లి రమేశ్, శంకర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

### నేడు పెద్దపల్లికి హోం మంత్రి రాక

పెద్దపల్లి, నవంబర్21: రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ నేడు పెద్దపల్లి జిల్లా కేంద్రానికి రానున్నారని పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్‌లో నిర్వహించే మైనార్టీ ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి మహమూద్ అలీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. అలాగే మధ్యాహ్నం ఒంటి గంటకు పెద్దపల్లి పట్టణంలోని స్వరూప గార్డెన్‌లో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవా రెడ్డి హాజరు కానున్నారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, మైనార్టీలు, దివ్యాంగులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు.

# కాంగ్రెస్ కావాలా.. కరెంట్ కావాలా..?

- ప్రజలు ఆలోచించి నిర్ణయించుకోండి
- అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌ను ఆదరించండి
- కారుకు ఓటేసి నన్ను అఖండ మెజార్టీతో గెలిపించండి
- ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- ధర్మారం మండలంలో ముమ్మర ప్రచారం



ధర్మారంలో మంత్రి ఈశ్వర్‌ను ఎత్తుకుని ఊరేగిస్తున్న పార్టీ నాయకులు

ధర్మారం,నవంబర్ 21: రాష్ట్రాన్ని యాభై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీలేదు..కనీసం తాగేందుకు నీళ్లివ్వలేదు..ఎన్నికలు రాగానే ఆ పార్టీ నాయకులు అబద్ధాల గ్యారెంటీలతో ముందుకువస్తున్నారు..కానీ బీఆర్ఎస్ అన్ని వర్గాలకు మేలు చేసింది. రైతాంగానికి ఫ్రీ కరెంట్ ఇస్తున్నది..' ఈ తరుణంలో ప్రజలు ఆలోచించాలి. 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలా? ప్రజలను నిండా ముంచిన కాంగ్రెస్ కావాలా? తేల్చుకోవాలని ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి నన్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంగళవారం ధర్మారం మండలం కొత్తపల్లి, బొమ్మరెడ్డిపల్లి, ధర్మారం, ఖిలా వనపర్తి గ్రామాల్లో ప్రజాఆశీర్వాద సభలకు హాజరయ్యారు. ఆయాగ్రామాల్లో జనం పెద్దసంఖ్యలో తరలి వచ్చి స్వాగతించారు. మహిళలు బతుకమ్మలు, మంగళహారతులతో ఆశీర్వదించారు. పలువురు బొట్టుపెట్టారు. ధర్మారం గాంధీ విగ్రహం దగ్గర నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను నమ్మి మోసపోవద్దని సూచించారు. వాళ్లు అనేక సంవత్సరాలు పాలించి ప్రజలను ముంచిందే తప్పా ఉద్ధరించంలేదని మండిపడ్డారు. ఐదు గ్యారెంటీల పేరుతో కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలు నమ్మి అధికారమిస్తే కర్ణాటక గతే ఎదురవుతుందని చెప్పారు. పొరపాటున చెయ్యి గుర్తుకు ఓటేస్తే ఉన్న పథకాలను ఉడగొడతారని దుయ్యబట్టారు. అన్ని సామాజిక వర్గాలు, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో ను ప్రజలు నమ్మి తమ పార్టీకి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరిగి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుబంధు ద్వారా సహాయం రూ.16 వేలు, ఆసరా పింఛన్లు రూ.5,016, దివ్యాంగుల పింఛన్ రూ.6,016 పెంచి అందజేస్తామని వెల్లడించారు. ఆరోగ్య రక్ష పథకం ద్వారా వైద్య సహాయానికి రూ.15 లక్షల సహాయం అందించడం, తెల్లరేషన్ కార్డు ఉన్నవారందరికీ సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.3 వేల గౌరవ భృతిని అందిస్తామని, రూ. 5 లక్షల బీమా పథకాన్ని వర్తింప చేయడం, రూ.400 కే సిలిండర్ గ్యాస్ అందించడం, తెలుగు కార్డు ద్వారా సన్న బియ్యం అందిస్తామని మంత్రి ఈశ్వర్ హామీ ఇచ్చారు. బొమ్మరెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాలకు కొత్తగా ఎస్సారెస్పీ అనుబంధ కాలువ నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.25 కోట్ల నిధులు మంజూరు చేయించామని వివరించారు. భవిష్యత్తులో ధర్మారం పట్టణంగా అభివృద్ధి కాబోతుందని ఇప్పటికే ఇక్కడ అభివృద్ధి కోసం కోట్లాది నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేశామని, రోడ్లను 4 వరుసలుగా విస్తరింపజేసి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయించి కొత్త శోభను తీసుకొచ్చామని ఆయన గుర్తు చేశారు.రూ.17 కోట్ల నిధులు మంజూరైన నేపథ్యంలో కరీంనగర్-రాయపట్నం 4 రహదారులు అభివృద్ధి చెందనుందని ఆయన అన్నారు. ఈ క్రమంలో తనను ఇక్కడి ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి తననకు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ధర్మారం రూపురేఖలు మారుస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, సర్పంచులు పూస్కూరు జితేందర్‌రావు, కోమటిరెడ్డి లలిత, సాగంటి తార, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఎంపీటీసీలు గాగిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, మోతె సుజాత, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యులు పూస్కూరు రామారావు, ఎగ్గెల స్వామి, మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫి, ఉప సర్పంచ్ ఆవుల లత, వార్డు సభ్యులు, విండో మాజీ చైర్మన్ పూస్కూరు నర్సింగారావు,మాజీ జడ్పీటీసీ నార బ్రహ్మయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, నాయకులు కోమటిరెడ్డి తిరుపతిరెడ్డి, సంకరి నర్సింగం, బాస తిరుపతి రావు, మోతె అంజయ్య పాల్గొన్నారు.

# గోస పెట్టిన కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

- ఆ పార్టీ అబద్ధాలకు తలొగ్గితే చీకటి రోజులే
- స్వపరిపాలనలో ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ దవాఖానలు
- కారు గుర్తుకు ఓటేసి, బీఆర్ఎస్‌ను ఆదరించాలి
- పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- ఐదు గ్రామాల్లో దాసరి ప్రచారం



కాల్వశ్రీరాంపూర్: బీఆర్ఎస్‌లో చేరిన ఉప సర్పంచ్ మహేశ్‌కు గులాబీ కండువా కప్పుతున్న మనోహర్‌రెడ్డి

జూలపల్లి, నవంబర్ 21: యాభై ఏండ్లు గోస పెట్టిన కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని వెంకట్రావ్‌పల్లి, కాచాపూర్, కీచులాటపల్లి, కుమ్మరికుంట, జూలపల్లి గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఓటర్లను పలకరిస్తూ పార్టీ మ్యానిఫెస్టో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలు, రైతుల ఆత్మహత్యలు, ఆకలి చావులు, ఎరువుల లైన్లు, తాగు, సాగు నీటి కొరతను ప్రజలు గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. కర్ణాటకలో హామీలు ఇచ్చి తీర్చని కాంగ్రెస్ ఇక్కడ ఎలా ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ మాయమాటలు, మోసాలు, అబద్ధపు ప్రచారాలకు తలొగ్గితే ఆనాటి చీకటి రోజులు తప్పవని హెచ్చరించారు. వాస్తవాలు గ్రహించి పని చేసే ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించి మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ దవాఖానలను తీర్చిదిద్దారని వివరించారు. కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ రఘువీర్‌సింగ్, ఎంపీపీ కూసు కుంట్ల రమాదేవి, జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, సర్పంచులు మేచినేని సంతోశ్‌రావు, కొత్త శకుంతల, రేశవేని రాధ, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, దండె వెంకటేశం, కత్తెర్ల శ్రీనివాస్, ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడు విశారపు వెంకటేశం, పార్టీ మండల గౌరవాధ్యక్షుడు కంది చొక్కారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు కొత్త రవీందర్, అడప లక్ష్మణ్, గొడిశెల రవి, శాతళ్ల కాంతయ్య, లోక రవీందర్ రెడ్డి, కామ రాజు, గండు మల్లారెడ్డి, నాడెం మల్లారెడ్డి, తొగరు శ్రీనివాస్, పల్లె ప్రసాద్, ర్యాకం భాస్కర్, దుగ్యాల వెంకట్‌రావు, మచ్చ యాదగిరి, కొత్త శ్రీధర్, దొంత తేజ, అమరగాని శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల శ్రీధర్, కొప్పుల అజిత్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ శ్రేణులు

కాల్వశ్రీరాంపూర్, నవంబర్ 21: మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మంగళవారం దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ నాయకులు కాశిపాక రమేశ్, బెజ్జాల వంశీ, ఈర్ల నితిన్, శ్రావణ్, విష్ణు, రాజ్‌కుమార్, నవీన్, అనిల్, శివ, కృష్ణ, మనోజ్‌కుమార్, ఇల్లందుల లచ్చయ్య, మహేశ్, కాశిపాక రాజ్‌కుమార్, దామెర సురేశ్, ఈర్ల రాజ్‌కుమార్, సిద్దార్థ, రాజు, గొర్రె అభి, రత్నం తదితరులు బీఆర్ఎస్‌ల్ చేరారు. వారికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాసం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి , నాయకుడు కాంపెల్లి సతీశ్ ఉన్నారు. అలాగే కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాత్‌పల్లి గ్రామ ఉప సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు అల్లంల మహేశ్, వార్డు సభ్యురాలు ఏడుమ్యాకల రాజు, లక్కాకుల లతారమేశ్, గంగారం గ్రామ పరిధిలోని ఊషన్నపల్లెకు చెందిన నాయకులు ఆవుల జైపాల్, ఐలయ్య, బాలకృష్ణ, ముస్కు తిరుపతి, బాకారపు రమేశ్ మంగళవారం గులాబీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఇక్కడ ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీలు వంగళ తిరుపతిరెడ్డి, గంట రాములు, ఆర్బీఎస్ మండల కన్వీనర్ నిదానపురం దేవయ్య, మాజీ సర్పంచ్ రావిశెట్టి సారయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గొడుగు మల్లేశ్, కొట్టె సంపత్, పులి సాగర్‌రెడ్డి, కుంట శ్రీకాంత్, తాత రాజకొంరయ్య, గొడుగు స్వామి, ఇంజం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.